RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
సోమవారం, నవంబర్ 25 2024
quicktodaynews.com


# పాపికొండల అభయారణ్యంలో పర్యాటకుల సందడి





## శని ఆదివారాల్లో సుమారు 1500 మంది పర్యాటకులు

**దేవీపట్నం నవంబర్ 24: క్విక్ టుడే న్యూస్**

పాపికొండల విహారయాత్రకు శనివారం ఆదివారం భారీగా పర్యాటకులు వెళ్లారు. గోదావరి నదిలో పర్యాటక బోట్లు సందడి చేశాయి. ఎస్ఐ షరీఫ్ ఆధ్వర్యంలో బోట్లు పరిశీలన చేయడంతో పాటు, పర్యాటకులకు సూచనలు ఇచ్చారు. దేవీపట్నం నుంచి పాపికొండల విహారయాత్రకు. శనివారం 9 పర్యాటక బోట్లలో 604 మంది పర్యాటకులు వెళ్ళగా, ఆదివారం 12 బోట్లలో 830 మంది పర్యాటకులతో గోదావరి నదిలో విహారయాత్ర సందడిగా సాగింది. ఉదయం 9 గంటలకు బయలుదేరిన పర్యాటక బోట్లు గోదావరి నది చుట్టుపక్కల ఉన్న ప్రకృతి అందాలను తిలకిస్తూ, మధ్యాహ్నం సమయానికి పాపికొండలకు చేరుకున్నారు. అక్కడ పేరంటాలపల్లి వద్ద శివాలయాన్ని దర్శించుకుని, పర్యాటక ప్రాంతాలను తిలకించి తిరిగి ప్రయాణమయ్యారు. సాయంత్రం ఐదు గంటలకు గండి పోచమ్మ తల్లి ఆలయం వద్ద ఉన్న బోట్ పాయింట్ వద్దకు చేరుకున్నారు.విహారయాత్రకు వెళ్లే పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతోపాటు అందరికీ లైఫ్ జాకెట్లు వేయించామని టూరిజం శాఖ అధికారులు తెలిపారు. పర్యాటకులందరూ లైఫ్ జాకెట్లు వేసుకున్న తరువాతే పర్యాటక బోట్లను అధికారులు అనుమతిస్తారు. ఈ కార్యక్రమంలో టూరిజం ఇరిగేషన్ పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## వివాహిత అదృశ్యం..కేసు నమోదు

**శివ్వంపేట ప్రతినిధి నవంబర్ 24 (క్విక్ టు డే న్యూస్)**

వివాహిత అదృష్టమైన సంఘటన చెన్నాపూర్ లో చోటుచేసుకుంది మెదక్ జిల్లా ,శివ్వంపేట మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన మర్కంటి రాకేష్ (25) అతని భార్య మర్కంటి వీణ(23) కనిపించట్లేదు ఆదివారం పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇచ్చినారు, ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం శనివారం ఉదయం మర్కంటి రాకేష్ పనిమీద శివంపేటకు వెళ్లాడు అని,అతని తల్లిదండ్రులతో కలిసి భార్య వీణ పొలం వద్దకు వెళ్ళింది,మధ్యాహ్నం భోజనానికి వీణ ఇంటికి వెళ్ళింది, అయితే రాకేష్ తల్లిదండ్రులు మూడు గంటలకు ఇంటికి వచ్చి చూడగా వీణ కనిపించలేదు అని చుట్టుపక్కల వెతికిన, బంధువులకు ఫోన్ చేసిన ఆచూకీ తెలియకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు,



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు

**శివ్వంపేట ప్రతినిధి నవంబర్ 24 (క్విక్ టు డే న్యూస్)**

శివ్వంపేట మండలంలోని సికింద్లాపూర్ గ్రామ శివారులో కొలువైన లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి మెదక్ జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని లక్ష్మి నరసింహస్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపై ఉన్న దేవా లయానికి భక్తులు కాళినడకన చేరుకొని స్వామివారిని ఒడిబియ్యం, పట్టు వస్త్రాలు, తలనీలాలు సమర్పించారు. కింద దేవాలయంలో స్వామివారిని అభిషేకం, అర్చనలతో పాటు లక్ష్మీనరసింహ్మస్వామి వారి కల్యాణం, వ్రత మండపంలో సమూహిక సత్యనారాయణ స్వామి పత్రాలు నిర్వహించి,ఆలయం పక్కన ఉన్న గుండంలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.క్యూలైన్ల వద్ద భక్తులను ఎట్లాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తునం అని ఆలయాల ప్రధాన అర్చకుడు.దనుంజయ శర్మ ఈవో శశిధర్ తెలిపారు





## నాగార్జున కాలనీ భక్తజన మండలి మహిళా బృందానికి చీరల పంపిణీ

**నల్గొండ ప్రతినిధి.నవంబర్ 24. (క్వి క్ టుడే న్యూస్ )**

నల్గొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నాగార్జున కాలని ( బీట్ మార్కెట్ దేవాలయం ) చెందిన భక్తజన మండలి మహిళ బృందానికి తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్థానిక కౌన్సిలర్ యామ కవిత దయాకర్ తో కలిసి చీరలను అందజేశారు . గత కొన్ని రొజులుగా రమేష్ చారి అధ్వర్యంలో 54 మంది మహిళలు జడ కొలాటంలో శిక్షణ పొందుతున్నారు. వారికి అవసరం అయిన చీరలను ఇవ్వగలరని గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే స్పందించిన ఆయన వారికి నేడు చీరలను పంపించడం జరిగింది . గుత్తా సుఖేందర్ రెడ్డి నేడు స్వయంగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతు " అధ్యత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు . సాంప్రదాయ కళలను కాపాడుకొవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థినిలు కూడా ఈ కొలాట కళను నేర్చుకొవాడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సినీయర్ నాయకులు అయితగొని స్వామిగౌడ్ , ఎన్ వెంకటేశ్వర్ రావు , హరికృష్ణ , చిలుకరాజు శ్రీనివాస్ , సురిగి మారయ్య ,తదితరులు పాల్గొన్నారు .

